# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 29 అక్టోబర్ 2025




## ఘనంగా మధిరలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మధిర, అక్టోబర్ 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక కె.వి.ఆర్ హాస్పటల్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి బర్త్డే కేకు ను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శీనన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఉంది ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం స్థానిక కె.వి.ఆర్ హాస్పటల్ నందు ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా

### ప్రజా సమస్యలకై జరిగే ధర్నా జయప్రదం చేయండి

### సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్

**ఖమ్మం, అక్టోబర్ 28 (నినాదం):** ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సిపిఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్లు లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతలు బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# ఫిరాయింపు ఫికర్ లేదు..!

### ఉప ఎన్నిక ప్రసక్తే లేదు..!

### ద్వంద వైఖరే రక్షణ కవచం..!





**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** ఫిరాయింపు ఫికర్ లేదు ... ఉప ఎన్నిక ప్రసక్తే లేదు... నియోజకవర్గంలో బి ఆర్ఎస్... సీఎంను కలిసినప్పుడు కాంగ్రెస్.... రాహుల్ గాంధీ పేరు ఎక్కడ ఉచ్చరించరు... సమావేశమే ఏదైనా కాంగ్రెస్. ముచ్చటే ఉండదు. ముక్తసరిగా సీఎం రేవంత్ రెడ్డి అంటూ ముగిస్తారు. వ్యక్తిగత కొల్లపురం చెప్పు కొని నిధులు తీసుకొస్తున్నానని వన్ మెన్ షో నే ఆయనకు ఇష్టం. పార్టీ ఫిరాయించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ సన్నిధిలో వెలిగిపోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో బంధం బలపడినట్టుంది. ఇలా వెళ్లి అలా కలిసొస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కొట్టే ప్రతి కొబ్బరికాయ ఖరీదు మినిమం 40 లక్షల పైనే ఉంటుంది. సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఎమ్మెల్యే కాంగ్రెస్ పాట పాడుతున్నారు. నియోజకవర్గానికి వచ్చేసరికి 90 శాతం టిఆర్ఎస్ క్యాడర్ తోనే ఎంజాయ్ చేస్తున్నారు నియోజకవర్గంలో హస్తం గుర్తుంటే ఎమ్మెల్యేకు చిరాకు పుట్టించే అంశం. కాంగ్రెస్ కార్యకర్తలు అంటే ఆయనకు గిట్టని వ్యవహారం. దీంతో టిఆర్ఎస్ కేడర్ తో కలిసి అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే నిధులతో కొబ్బరికాయ లు కొడుతున్నారు. సిసి రోడ్లు పూర్తిగా నాసిరకంతో నిర్మిస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ వెంట ఉండే ద్వితీయ శ్రేణి నాయకులు ఆరోపిస్తున్నారు. డస్ట్ కలిపి సిసి రోడ్లు వేస్తున్నారని ఇవి సంవత్సరం కూడా నిలువబడవని చెబుతున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 కోట్లలో 99 శాతం కాంట్రాక్ట్ పనులు ఎమ్మెల్యేనే షాడో కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్నారని నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెప్తారు. స్థానిక కాంట్రాక్టర్లందరూ గత రెండు సంవత్సరాలుగా పనులు లేక నిరాశతో మగ్గుతున్నారు. ఇక జిల్లా పోలీస్ శాఖలో ఎమ్మెల్యే ఏజెంట్ల హవా కొనసాగుతుంది. ఒక అడుగు ముందుకేసి పోలీస్ అధికారుల తో బలవంతంగా చిట్టీల వ్యాపారం లో భాగస్వామ్యం చేస్తున్నారని తెలుస్తుంది. ఎమ్మెల్యే పేరు చెప్పి ట్రిప్లో వైట్ కాలర్ నేరగాళ్లను కాపాడుతున్నట్టు తెలుస్తుంది.. రెవెన్యూ శాఖలో ఎమ్మెల్యే సంతకం లేనిది ఏ పని జరగడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే పేరు చెప్పి అడ్డగోలుగా సంపాదిస్తున్నారని ప్రతి పనికో రేటు పెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర క్యాబినెట్లో చెప్పేదొకటి... నియోజకవర్గంలో చేసేది మరొకటి.. స్పష్టమవుతుంది.. ఇందుకు నిదర్శనం కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పానల్ ఉందంటూ ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుంది. మంత్రులు స్పందించి అసలు కాంగ్రెస్ కు ఫ్యామిలీ లేదని ఖండించడంతో కాంగ్రెస్ పార్టీ పట్ల ఎమ్మెల్యే ఎంత దుష్ప్రచారం చేస్తున్నారనేది అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ చూసి జీవన్ రెడ్డి ఆవేశంతో ఊగిపోతున్నారు. అధికార వ్యామోహం ఎంత ఘోరమైందంటే ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే ఏదైనా గుర్తు పెట్టుకొని గెలవాలనిపిస్తుందట మహాత్మా గాంధీ బతికున్నంత కాలం ఎవరి టోపీ వాళ్ళు పెట్టుకున్నారు. ఆయన కన్నుమూసిన క్షణం నుంచి ఒకరికొకరు టోపీలు పెట్టడం నేర్చుకున్నారు కాంగ్రెస్ లో ఇప్పటికీ ఇదే సాంప్రదాయం కొనసాగుతుంది. అదేందో కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కూడా ఈ సాంప్రదాయం వెంటనే అంటుకుంది. జగిత్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ కార్యకర్తలు తనకు దారి ఇవ్వకపోయినా ఎమ్మెల్యే సంజయ్ కృంగిపోలేదు. నేటి అవమానాలు రేపటి బహుమానాలనుకుని సర్దుకున్నారు. జీవన్ రెడ్డి ఎన్ని తిట్టిన తిట్టు ఫర్ తిట్టు అనేది సంజయ్ పాలసీ కాదు. ఎవరికి ఛాన్స్ వస్తే వారే డాన్స్ చేయాలనేది ఆయన సిద్ధాంతం. విషయానికి విషయమే.. తిట్టవలసిన చోట తిట్టటానికి సంజయ్ కుమార్ ఎప్పుడు వెనుకాడరు. తక్కువ సమయంలోనే క్యాబినెట్లోకి బాగా దూసుకుపోయే విధానం నేర్చుకున్నారు. ఏది సీక్రెట్ గా ఉంచాలో ఏది మార్కెట్లో ఉంచాలో బాగా అలవర్చుకున్నారు. ఈ లక్షణం జీవన్ రెడ్డికి నచ్చలేదు. కొందరు అక్రమ చెడబాటుదారులు దూసుకొచ్చి పార్టీని పాడు చేస్తున్నారని బాధపడతారు. 1978 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో పార్టీ నాయకులు చేసే తప్పుల వలనే కాంగ్రెస్ అధికారం కోల్పోయిన సంఘటనలే అధికంగా ఉన్నాయని అంటారు. ఓట్లు వేసిన వారు పాట్లు పడుతున్నారు.. నమ్మించి ముంచావు.. నిధుల జేబు కత్తిరించావు.. అని సీఎం రేవంత్ రెడ్డి పై జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా చార్జీలు పెంచి జనాన్ని సతాయిస్తున్నాడని వాపోతారు. నిరుపేద ప్రజలను నిర్లక్ష్యపరిచి అప్పులు తేవడం గొప్ప అవుతుందా అని ప్రభుత్వంపై సింగిల్ లెగ్ తో లేస్తున్నారు. ఏదైనా మెరైకల్ జరిగి ఉప ఎన్నికలు వస్తే ఎంత బాగుంటుందో... కడుపు రగిలిపోతుంది. ఆరు నెలలకు సీఎంను మార్చే సాంప్రదాయం కాంగ్రెస్ లో ఉన్న ఇప్పుడు ఎందుకో అది పనిచేస్తలేదు. నిజాయితీపరున్ని ఏడిపించిన పార్టీ కి. ఉసురు తప్పక తగులుతుందని . నిరసన గీతం పాడుతున్నారు. అక్కడ సీఎం మనోడే ...ఇక్కడ టిఆర్ఎస్ మనదే ఈ రెండు కళ్ళ సిద్ధాంతంతో కాంగ్రెస్ పార్టీ ఆ ప్రతిష్ట ఫాలో అవుతుందని పెద్దాయన ఆవేదన. కాంగ్రెస్ ప్రభుత్వంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంజాయ్ చేయడం ఏంటో అర్థం కాని పరిస్థితి అని జెండా మోసిన కార్యకర్తలు కూడా కృంగిపోతున్నారు. జగిత్యాల నియోజకవర్గం లో టెంపరరీ కాంగ్రెస్ హవా నడుస్తోంది. నిజం తెలుసుకునే లోపు కాంగ్రెస్ నిండా మునిగిపోతుందని పెద్దాయన నమ్మకం. ఉంచుకున్న దాన మోజులో పడి కట్టుకున్న దాన్ని కంట గతి తెచ్చావని జీవన్ రెడ్డి ప్రజల వద్ద వాపోతున్నారు. కాంగ్రెస్ నిధులతో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఎంజాయ్ చేస్తుందని పుణ్యకాలం గడిచాక వీళ్లంతా తిరిగి టిఆర్ఎస్ లోనికే అని పెద్దాయన ఆవేదన వ్యక్తం చేస్తారు.

## ఎర్రగడ్డలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం)** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎర్రగడ్డ డివిజన్లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, విజయ రెడ్డి లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన ఇంటింటి ప్రచారం ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు.గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రభుత్వ పరమైన పథకాలకు సంబంధించి ఎలాంటి లబ్ది పొందలేకపోయామని ఓటర్లు వాపోయారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వపరమైన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని వారు పేర్కొంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొంటున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండానే రెపరెపలాడనుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో వెలిచాల ప్యానల్ ప్రచార పర్వం

### తాజాగా మద్దతు ప్రకటించిన నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థులు సీనియర్ కాంగ్రెస్ నేత

### వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో సంఘీభావం



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలోకి దిగిన నిర్మల భరోసా ప్యానల్ కు రోజురోజుకు అనూహ్యంగా మద్దతు పెరుగుతున్నది. ప్రచారపర్వం వినూత్న రీతిలో కొనసాగుతున్నది. తమ ప్యానెల్ ను ఎందుకు గెలిపించాల్సిన అవసరం ఉందో అర్బన్ బ్యాంక్ మెంబర్లకు ఆకట్టుకునే రీతిలో అవగాహన కల్పిస్తున్నారు రాజేందర్ రావు. దీంతో సీనియర్ నేతలు.. పోటీలో ఉన్నవారు..అర్బన్ బ్యాంక్ మెంబర్లు ఆలోచనలో పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల భరోసా ప్యానల్ కు సంఘీభావం ప్రకటిస్తున్నారు. తాజాగా మంగళవారం నామినేషన్లు వేసి బరిలో నిలిచిన ఇద్దరు రాజేందర్ రావు ప్యానల్కు మద్దతు ప్రకటించారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ఇటీవల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ముందుకొచ్చి వెలిచాల రాజేందర్ సమక్షంలో నిర్మల భరోసా ప్యానల్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వీరితోపాటు సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్లో పని చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిండిగాల మధు తన సంపూర్ణ మద్దతును వెలిచాల రాజేందర్ రావు ప్యానల్ కు ప్రకటించారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంకు అభివృద్ధి చెందుతుందనీ, అభ్యర్థుల వ్యక్తిత్వం గుణగణాలు చూసి మద్దతు ప్రకటించామని ధరణికోట దామోదర్ యాగండ్ల రవి, దిండిగాల మధు పేర్కొన్నారు. రాజేందర్ రావ్ బలపరుస్తున్న ప్యానెల్ కచ్చితంగా గెలిచి తీరుతుందని రాజేందర్ రావు ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంకుకు మహర్దశ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వీరితోపాటు బీర్పూర్ నాగేశ్వరరావు చిలుక హనుమంత రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థులపాటు సీనియర్ కాంగ్రెస్ నేత తమ ప్యానెల్ కు మద్దతు ప్రకటించడం పట్ల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ గెలుపు దాదాపు ఖాయమైందని సీనియర్ నేతలు.. పోటీలో ఉన్నవారు..అర్బన్ బ్యాంకు మెంబర్ల నుంచి తమకు రోజురోజుకు మద్దతు పెరుగుతున్నదనీ, సపోర్ట్గా ముందుకు వస్తున్న వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. తమ ప్యానెల్ గెలుపు అర్బన్ బ్యాంకు మలుపుకు సంకేతమని రాజేందర్ రావు తెలిపారు. తమ ప్యానెల్ గెలుపు పైనే అర్బన్ బ్యాంక్ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జై పొంగులేటి నినాదంతో డీజే సప్పులతో ఆడపడుచుల కోలాటా నృత్యాలతో మండలలో పండుగ వాతావరణం!





**పాలేరు అక్టోబర్. 28( నినాదం):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో ఇచ్చేసి ముందుగా కొక్కిరేణి స్టేజి వద్దనుండి డీజే పాటలతో కోలాట నృత్యాలతో జై పొంగులేటి జై పొంగులేటి శ్రీనన్న అనే నినాదంతో భారీ జన సంద్రోహంతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో చావా శివరామకృష్ణ సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచారు శివరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధిలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడలో నడవాలని రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఆయన చేసే సేవలో మనం కూడా బాగా స్వామీయులం కావాలని ఆయన పట్ల మనకున్న ప్రేమ అభిమానాలు చూపించాలని ఎల్లప్పుడూ ఆయన ప్రేమానురాగాలు మనపై ఎల్లప్పుడూ కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్. మద్దలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ తాటికొండ కిరణ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము సిరి గద్దె ఉపేందర్ గుగ్గిల అంబేద్కర్ మండల కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్ పొట్ల కిరణ్ గొల్ల లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ మేకల సైదులు వెన్నం సుధాకర్ రెడ్డి ముఖపాటి నాగేశ్వరరావు పోసులూరి సురేష్ పోలేపొంగు నరసింహారావు చామకూరి శ్రీనివాస్ షేక్ సలీం గుగులోత్. సురేష్ తిమ్మిడి వెంకట్ సోమనబోయిన మహేష్ జడల రమేష్ మండల ప్రజలు పాల్గొన్నారు.

## సత్యనారాయణ మరణం పట్ల దామోదర్ యాదవ్ సంతాపం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణం పట్ల కొత్తగూడెం మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ వేల్పుల దామోదర్ యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతిని చేకూర్చాలని వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ వేల్పుల దామోదర్ యాదవ్ ప్రార్థించారు.

## అవసమైతే వారిపైనా పోక్సో కేసు నమోదు చేయాలి

### లైంగిక వేధింపుల్లో హెచ్ఎం, సిబ్బంది పాత్రపై విచారణ కొనసాగుతోంది

### ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సీరియస్ గా ఉన్నారు

### వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్య దారుణం

### బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది

### తెలుగు రాష్ట్రాలపై భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** కరీంనగర్ జిల్లాలోని ఓ పాఠశాలలో యాకుబ్ భాషా అనే అటెండర్ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత 5 రోజుల నుండే లోతైన విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పోక్సో కేసు కావడంతో విషయం బయటకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటకు రానియ్యలేదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తేలడంతో ఈరోజు హెచ్ఎం ను కూడా సస్పెండ్ చేశారన్నారు. ఒకవేళ లైంగిక వేధింపుల విషయంలో హెచ్ఎం, ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. ఒకవేళ వారి పాత్ర కూడా ఉన్నట్లు తేలితే వారిపై పోక్సో కేసు నమోదు చేసేందుకు వెనుకాడొద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. ఈరోజు కరీంనగర్ లో ఓ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. "నిన్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో జరిగిన ఘటన దారుణం. ఇది పోక్సో కేసు. పిల్లల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య. దీనిని ప్రచారం చేయడంవల్ల వాళ్ల జీవితాలు ప్రమాదంలో పడతాయి. దయచేసి మీడియా సంయమనంతో వ్యవహరించాలి"అని అభ్యర్ధించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గత 5 రోజుల నుండి లోతైన విచారణ జరిపించారు. నివేదిక తెప్పించారు. నిందితుడికి ఏ విధమైన ట్రీట్ మెంట్ ఇవ్వాలో ఆ ట్రీట్ మెంట్ ఇస్తున్నారు. ఈ వ్యవహారంలో హెడ్మాస్టర్ నిర్లక్ష్యం కూడా ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెను సస్పెండ్ చేశారు. వారి పాత్ర ఉంటే వాళ్లపైనా పోక్సో కేసు పెట్టేందుకు వెనుకాడవద్దని అధికారులకు చెప్పాను. పిల్లలకు భరోసా ఇవ్వడంతోపాటు వారి తల్లిదండ్రులు ఆందోళన పడకుండా ధైర్యం కల్పించాలని కోరిన. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి భరోసా కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు."అని వివరించారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని వంగర గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా "వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య దారుణం. నిర్బంధ విద్య కోసం ఇబ్బంది పెట్టకుండా విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. దురదృష్టమేమింటే ఆనాడు బీఆర్ఎస్ హయాంలోనూ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగింది. నెలల తరబడి విద్యార్థులు ఆందోళన పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పరిస్థితి మారుతుందేమోనని అందరూ భావించారు. కానీ కాంగ్రెస్ పాలనలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. గురుకులాల, హాస్టళ్ల దుస్థితి మారలేదు. ఒక ఘటన జరిగితే అది మళ్లీ పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ ప్రభుత్వం గురుకులాలను, హాస్టళ్లను గాలికి వదిలేయడంవల్లే ఈ దుస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వంపై గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా.అని వివరించారు.మొంథా తుఫాను ప్రభావంవల్ల తెలుగు రాష్ట్రాలకు నేడు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీంలను అలర్ట్ చేశాం. ఆంధ్రప్రదేశ్ లోని 19 జిల్లాల్లో వర్ష ప్రభావం భారీగా ఉన్నందున ఆ రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఇప్పటికే పంపించాం. ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. అవసరమైతే అదనపు టీంలను పంపేందుకు సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలోనూ పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రాణ నష్టం లేకుండా చూడాలి. కేంద్రం పక్షాన అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అని పేర్కొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 29 అక్టోబర్ 2025




### అంతర్జాతీయ కూచిపూడి నృత్యపోటీలలో

## పారమిత విద్యార్థులు ప్రతిభ

**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** ఇటీవల అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారామిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ నృత్యపోటీలలో యస్.అక్షయ సాయి , యం.స్నేహారెడ్డి 10వ తరగతి యన్.అద్వైత , యం.ప్రణవసాయి, హంసికా యాదవ్, సి.హెచ్.హనీష 8వ తరగతి, వి.సాకేత్,అశ్విక్ యాదవ్ 7వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం , కాశీ విశ్వనాథ ఆలయం, అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్, నోబుల్ వరల్డ్ రికార్డ్ , భుప్లాస్ వరల్డ్ రికార్డులనుండి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, నాట్యాచార్యులు వి.రంగాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణరావుకు ఘన నివాళులు

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం):** బిఆర్ఎస్ మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు సింగిల్ బిందె చైర్మన్ పొన్నగంటి సంపత్ హైదరాబాదులోని హరీష్ రావు నివాసానికి చేరుకొని సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణ రావు మృతి బాధాకరమని ఆయన ఆకస్మిక మరణానికి చింతిస్తున్నామని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంద్రపల్లె మాజీ సర్పంచ్ బల్గూరి రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



### రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

## పొంగులేటి జన్మదిన వేడుకలు

**మణుగూరు అక్టోబర్ 28 (నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లాల రాజకీయ చానిక్యుడు తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ మహత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మణుగూరులో మంగళవారం రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో కేకులు కట్ చేసుకుని ఆ పార్టీ మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ రెండు జిల్లాలకు ముద్దుబిడ్డ రాజకీయ చాణక్యుడు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలను ఈ రాష్ట్రం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు మదిలో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయాల్లో నైపుణ్యత కలిగిన వ్యక్తి పొంగులేటి సుధాకర్ రెడ్డి అని అభివర్ణించారు. సేవా భావం కష్టపడి పనిచేసే తత్వం కార్యకర్తలను నొప్పించక ఒప్పించ గల చాతుర్యంకలిగిన వ్యక్తి పొంగులేటి అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో పార్టీలో కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేసే ఏకైక గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. కార్యకర్తలకు వచ్చే సమస్యలను బాధలను తమ బాధలుగా భావించి ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించే మహోన్నత వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఆయన అందించిన సేవలకు గాను ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యాప్తంగా ప్రజలు ఆయనకి అనుగుణంగా పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. జన్మదిన సందర్భంగా ఆయన ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన పేర్కొన్నారు. పార్టీలో వచ్చే ఎంతటి సమస్యనైనా గంటల్లో పరిష్కరించి ట్రబుల్ షూటర్ గా పేరు ఉన్న పొంగిలేటి సేవలు ఎన్నటికీ మరవలేవని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనం సరోజ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి షబానా, బొడ్డు సౌజన్య, కోరి శ్యామల, దేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, డాకూరి సౌజన్య, బాడిశ పార్వతి, ఎండి షరీఫ్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్ ) కేసులలో గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో, గ్రేవ్ పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వేస్టిగేషన్ , స్టేషన్ మేనేజ్మెంటు తెలిసిఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు ( వి.పి.ఓ ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకం మవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్ , దయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండే లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాత నేరస్థులు కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి , ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయవిక్రయాల పైన, జూదం , పి.డి.ఎస్. రైస్ అక్రమ రవాణా లాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారి పై పీడీ యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి , నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, సి.ఐలు, ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

### గోల్డెన్ అవర్‌లో సరైన చికిత్సతో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినా ప్రాణాలు కాపాడుకోవచ్చు

#### న్యూరో సర్జన్ శ్రీకృష్ణాదిత్య



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** స్ట్రోక్ అనేది మెదడులో రక్తప్రసరణ ఆగిపోవడం లేదా రక్తనాళం పగిలిపోవడం వల్ల సంభవించే అత్యవసర వైద్య పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 4 సెకన్లకూ ఒక వ్యక్తి స్ట్రోక్‌కు గురవుతున్నారని నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాధిత్య అన్నారు. అక్టోబర్ 29న ప్రపంచవ్యాప్తంగా బ్రెయిన్ స్ట్రోక్ డే పురస్కరించుకుని నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాధిత్య మాట్లాడుతూ స్ట్రోక్ వచ్చిన తర్వాత మొదటి 4 నుంచి 5 గంటలు గోల్డెన్ హావర్ అని పిలుస్తారు. ఈ సమయం లోపల రోగికి సరైన చికిత్స అందితే మెదడు నష్టాన్ని గణనీయంగా తగ్గించి, రోగి పూర్తిగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఆలస్యం జరిగిన ప్రతి నిమిషం వేల మెదడు కణాల నష్టానికి దారితీస్తుందన్నారు. స్ట్రోక్ లక్షణాలను తక్షణం గుర్తించడం అత్యంత అవసరమని, ముఖం వంగిపోవడం, చేయి బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపించగానే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు. బీ ఫాస్ట్ పద్ధతి ద్వారా స్ట్రోక్‌ను గుర్తించవచ్చన్నారు. అందులో అకస్మాత్తుగా స్పృహ తప్పడం, చూపు తగ్గిపోవడం, ముఖం ఒక వైపుకు వంగిపోవడం, చేయి బలహీనపడటం, మాట తడబడటం లేదా స్పష్టంగా మాట్లాడలేకపోవడం, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, పొగతాగడం వంటి ప్రమాద కారకాలను నియంత్రించడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు.

## అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

### దర్గా, కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి

### బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ






**వేములవాడ, అక్టోబర్ 28(నినాదం):** అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయని, దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోందని, కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఆలయంలో భక్తులకు కనీసం రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలన్నారు. కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలని లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదని, ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు. వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లా కృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేణికింది అశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బండారి గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా

## మంత్రి పొంగులేటి బర్త్ డే వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గాంధీ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల పరిధిలోని 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ బేరియం తండా గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి హాజరై శీనన్న జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, పి.కుమార్, ఆర్టీసీ రాజు, మాజీ జెడ్పీటిసి పరంజ్యోతి ఇంద్రనిల్, భరత్, ఆనంద్, జి.రామకృష్ణ, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏండ్లు కఠిన కారాగార శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ జడ్జ్. అదనపు ఛార్జ్)ఎస్ సరిత మంగళవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మణుగూరు మండలం, వాగు మల్లారనకు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ ను మణుగూరు మండలం జానం పేటకు చెందిన గాడిద శ్రీనివాస్ పై 2024 /06/12వ తేదీన లైంగిక దాడి చేయగా, మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేసింది. ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకోగా, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా, చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి.రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.

## కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

**కోదాడ, అక్టోబర్ 28 (నినాదం):** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినులకు, గుంటూరు జిల్లా మంగళ గిరి లో జరిగిన 16 వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ నందు తమ ప్రతిభ చూపించి వివిధ కేటగిరీలల్లో బంగారు పతకాలు సాధించారు. విద్యార్థులను కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా విద్యార్థులను అభినందించారు. బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న హర్షిత, బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అంజలి , బంగారు పతకాలు సాధించగా... రవళి,



విజయ, శిరీష వెండి పతకాలు సాధించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, హ్యూమానిటీస్ విభాగాదిపతి రమేష్, కరాటే కోచ్ మాదవి లత, అధ్యాపకులు పాల్గొన్నారు

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయిపై జరిగిన

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ

**సిద్దిపేట అక్టోబర్ 28 (నినాదం):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు.. సిద్ధిపేట పట్టణ కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్మం న్యాయం ముసుగులో ఎవరు అయినా చెడు చేస్తే వారికి చట్టాలు వర్తించవా ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు లో ప్రధాన న్యాయమూర్తి గవాయి పైన దాడి చేసిన వ్యక్తి పైన ఇంతవరకు ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. జారండ్ లో ఒక జడ్జి పై న్యాయవాది వాగ్వాదం చేస్తే సుమోటోగా కేసు నమోదు చేశారు అలాగే రౌడీ షీటర్ ను ఎన్కౌంటర్ చేస్తే సుమోటంగా మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేసింది కానీ సీజే పై దాడి చేస్తే కేస్ నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్ గవాయి న్యాయవ్యవస్థలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అమలుకు నిర్ణయం తీసుకున్నారు.ఇంతకు ముందు ఏ ప్రధాన న్యాయమూర్తి చేయని విధంగా అమలు చేశారని హ నిర్ణయానికి దాడి ప్రధాన



కారణమన్నారు. ప్రధాన న్యాయమూర్తి దళితుడు కాబట్టి కేసులు నమోదు చేయడం లేదు అగ్రవర్ణాలు అయి ఉంటే కేసు నమోదు చేసేవారు కాదా అని ప్రశ్నించారు.దాడికి ముందు సొంత రాష్ట్రం మహారాష్ట్ర వెళితే అక్కడ ప్రభుత్వం ప్రోటోకాల్ కూడా ఇవ్వడం లేదని అప్పుడే కేసు నమోదు చేస్తే ఇంతవరకు వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు..దళిత జస్టిస్ పైన జరిగిన దాడి ని కండిస్తూ నవంబర్1న దళితుల ఆత్మ గౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మ గౌరవ ర్యాలీ లో ఒక్క దళితులే కాదు కుల మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు, మల్లిగారి యాదగిరి, పెర్కపర్యారాములు,రమేష్ తదితరులు పాల్గొన్నారు




## నిజాయితీని చాటుకున్న నాదెండ్ల సుధాకర్

### సుధాకర్‌ను సన్మానించిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్

**మధిర, అక్టోబర్ 28 (నినాదం):** అక్టోబర్ 26 వ తారీఖున మధిర ఆజాద్ రోడ్డులో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ దగ్గర ఒక పర్సు మధిర పట్టణానికి చెందిన కరెంటు వైర్ మాన్ నాదెండ్ల సుధాకర్ కు దొరికింది ఆ పర్సులో 1800 రూ. క్యాష్, మరియు ఇంటికి సంబంధించిన తాళం చేతులు ఉన్నవి వెంటనే సుధాకర్ దగ్గరలో ఉన్న టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆ పర్సును, తాళం చేతులను సిఐ రమేష్ కు ఇవ్వటం జరిగింది. పోగొట్టుకున్న పర్స్ అన్నవరం గ్రామానికి చెందిన జమ్ముల రాంబాబుదిగా గుర్తించి వారిని పిలిపించి ఆ పర్సును తాళం చేతులను అప్పజెప్పడం జరిగింది. నిజాయితీని చాటుకున్న నాదెండ్ల సుధాకర్ను టౌన్ సిఐ రమేష్ మరియు సిబ్బంది కలసి సత్కరించడం జరిగింది దొరికిన పర్సును నిజాయితీగా అందజేసినందుకు జమ్ముల రాంబాబు సుధాకర్ ను అభినందించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
29 అక్టోబర్ 2025



### అధికారులు సమన్వయంతో
## కలిసి పనిచేయాలి
### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** జిహెచ్ఎంసి అధికారులు జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం హైదర్ నగర్ జలమండలి కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి డైరెక్టర్ ఆపరేషన్స్ పీవీ శ్రీధర్, సీజీఎం నారాయణ, జనరల్ మేనేజర్లు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, హరిశంకర్, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జలమండలి శాఖ పనితీరును సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో అభివృద్ధి చేపట్టే దిశగా ఈ రోజు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినదని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యలపై అధికారులు నిర్లిప్తతను విడాలని సూచించారు. అధికారుల దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యలపై స్పందించే అవసరం ఎంతైనా ఉందన్నారు. రోడ్డు కట్టింగ్ సమయంలో మంచి నీటి పైప్ లైన్, డ్రైనేజి పైప్ లైన్ వేసేటప్పుడు తవ్విన రోడ్లను వెంటనే మరమత్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం నారాయణ, డీజీఎం నాగప్రియ, డీజీఎం శరత్ రెడ్డి, డీజీఎం నరేందర్, మేనేజర్లు, నాయకులు సంజీవరెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్‌తో విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన
### వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు







**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):** ఓపెన్ హౌస్ తో విద్యార్థులు చట్టపరమైన అవగాహనకు వేదిక అవుతుందని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై వనపర్తి సీఐ కృష్ణయ్యతో కలిసి ప్రారంభించారు. వనపర్తి పట్టణంలోని వివిధ విద్యాసంస్థల నుండి దాదాపు వెయ్యిమంది విద్యార్థులు పాల్గొని పోలీసు వ్యవస్థ, చట్టపరమైన విధులు, సాంకేతిక పద్ధతులపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడమే కాదని, సమాజంలో చట్టపరమైన అవగాహన పెంపు, భద్రతా వాతావరణం నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఏంటో తెలుసుకోవాలని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ మోసాల నివారణకు 1930 టోల్‌ఫ్రీ నంబర్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మహిళల భద్రత కోసం భరోసా కేంద్రం, షీ టీమ్స్, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది షీ టీమ్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, నార్కోటిక్ డ్రగ్స్, కమ్యూనికేషన్ యూనిట్లకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఫింగర్ ప్రింట్ పరికరాల వినియోగం, డయల్ 100 సేవల ప్రదర్శన విద్యార్థులకు ఆసక్తిని రేపాయి. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపగా, పోలీసు–ప్రజల మధ్య అవగాహనా వంతెనగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చిన్నమ్మ తామస్, షీ టీమ్ ఎస్సై అంజద్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, పట్టణ ఎస్సైలు హరిప్రసాద్, శశిధర్, షీ టీం, భరోసా, నార్కోటిక్ డ్రగ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పొగ సూరుతున్న న్యూ శ్రీనగర్ బస్తీ

**ఆసుపత్రుల పాలవుతున్న కుటుంబాలు**

**చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేసినా పట్టింపు లేని ప్రజా నాయకులు, అధికారులు**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్28,(నినాదం):** బస్తీ పొగ బారుతున్నది.. అక్కడి కుటుంబాలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలైతు అవస్థలు పడుతాయన్నరు. అక్కడి పరిస్థులను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకపోయాం పట్టింపు లేదని ఇక్కడి జనం చెబుతున్నారు. ఇది మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కొక కోలా కంపెని వెనుక ఉన్న న్యూ శ్రీనగర్ బస్తీ పరిస్థితి.. దశాబ్దాల క్రితం వందలాది కుటుంబాలతో బస్తీ ఏర్పడింది. అప్పట్లో కొందరు వ్యక్తులు ఇండ్లల్లో చిన్న చిన్న పొయ్యిలు పెట్టి మీక్షర్ తాయారి చేసి అమ్ముకునే వారు. దాంతో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదు. అయితే ఇప్పుడు అదే వ్యక్తులు పెద్ద పెద్ద షెడ్ల తో బట్టీలు కట్టి కట్టెల మంటతో కంపెనీలు నడుపుతున్నారు. దీంతో బస్తీ మొత్తం పొగ కమ్ముకుంటున్నది. వెరసి స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలై ఆసుపత్రుల చుట్టు తరుగుతున్న దుస్థితికి కారణమైందని శ్రీనగర్ కాలనీ వాసులు ఆందోళన పడుతున్నారు. జనావాసాల నడుమ ఇటువంటి కంపెనీ ఏమిటని అక్కడి కుటుంబాల కంపనీ యజమానిని ప్రశ్నిస్తున్నారు. దీనిపై అనేక సార్లు జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజానాయకుల దృష్టికి తీసుక పోయామని అయినా ఇక్కడి పరిస్థులపై వారికి చలనం లేదనే స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీనగర్ కాలనీలో మీక్షర్ తయారీ పేరుతో కంపెనీలు నడుపుతూ రోడ్ల మీద కట్టెల లోడ్ లు డంపు చేసి పాములు తేళ్లకు స్థావరాలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ



యజమాని పెద్ద మొత్తంలో బట్టీలు పెట్టి కట్టెల మంటతో మీక్షర్ ఇండస్ట్రీ నడుపుతుండటంతో బస్తీ కుటుంబాల్లో పొగ కమ్ముకుంటున్నది. బస్తీ లో రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలైతున్నరు. కాగా కంపెనీ యజమాని మాత్రం ఇది ఇండస్ట్రీయల్ ఏరియా తనకు అన్ని రకాలుగా అనుమతులతో పాటు పెద్ద పెద్ద వాళ్ళతో తనకు సంబంధాలు ఉన్నాయని బెదిరిస్తున్నరని కాలనీ వాసులు చెబుతున్నారు. నివాసాల నడుమ కంపెనికి ఎట్లా అనుమతులు ఇస్తారు.? అని అధికారులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాల క్రితమే తమ కాలనీ ఏర్పడింది అని జీహెచ్ఎంసి నుండి ఇంటి నెంబర్లు, రిజిష్టేషన్స్, అనుమతులతో బిల్డింగ్ నిర్మాణాలు చేసున్నామని రోడ్లు కరెంటు సౌర్యాలతో ప్రభుత్వానికి అన్ని రకాలం పన్నులు చెల్లిస్తున్నామని శ్రీనగర్ బస్తీ వాసులు చెబుతున్న పేర్కొన్నారు. ఏది ఏమైనా న్యూ శ్రీనగర్ కాలనీలో దశాబ్దాల నుండి వందలాది కుటుంబాలు నివాస కేంద్రగా ఉంది. అటువంటి కాడ ఇండస్ట్రీ నడపడం ఏమిటని పలువురు స్థానిక నాయకులు మండి పడుతున్నారు. అక్కడి మీక్షర్ కంపెనీల పై అధికారులు చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కాలనీలో కంపెనీ తొలగించాలి**
**– బస్తీ సీనియర్ నాయకులు అబ్దుల్ సయ్యద్**



న్యూ శ్రీనగర్ కాలనీలో పొల్యూషన్ కంపెనీ నిర్వహించడం నిలిపివేయాలి. మా నాన్నకు ఎటువంటి అలవాట్లు లేవు పొగ కారణమైన లంగ్స్ సమస్య వచ్చింది. మేము ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నాం.. అంతే కాదు చుట్టు ఉన్న కుటుంబాల్లో చిన్న పెద్ద తేడా లేకుండ ఇదే సమస్య ఉంది. దీనిపై ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం..

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి పెంచాలి

- **కలెక్టర్ నారాయణరెడ్డి**

**రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 28 (నినాదం) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి పెంచాలని క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై, వనమహోత్సవం ఎన్ఆర్ఇజిఎస్, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డీవోలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎపిఎమ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం చేయని వాటిని వెంటనే ప్రారంభించాలని, మార్క్ అవుట్ చేసిన ఇండ్లను బేస్మెంట్ లెవల్ కు తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిజమైన పేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టేలా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ ప్రతి గ్రామ, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో ఇన్స్టిట్యూట్లో వైకుంఠ



ధామాలలో, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి అయ్యేలా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను పరిశీలించుటకు టీంలు ఏర్పాటు చేసి నవంబర్ 1వ తేది నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా గ్రామీణ పథకం ద్వారా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.
జిల్లాలోని పాఠశాలలో గురుకులాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రతిరోజు పారిశుద్ధ్యం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో గురుకులాలలో మరమ్మతులు చేపట్టవలసిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని కొత్తగా నిర్మించే దగ్గర మరుగుదొడ్లను నిర్మించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, సివిల్ సప్లై అధికారి వనజాత, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఆర్డీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలి
### కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 28 (నినాదం) :** ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని,ప్రతి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రీజినల్ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్' సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అధికారులు, సిబ్బందిచే 'సమగ్రత ప్రతిజ్ఞ' చేయించారు. ఈ సందర్భంగా ఆయన సెంట్రల్ విజిలెన్స్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా విజిలెన్స్ వారోత్సవం ఈనెల 27 నుండి నవంబర్ రెండు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ ఉద్యోగి బాధ్యత విజిలెన్స్, విజిలెన్స్ అందరి బాధ్యత, ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న దళిత ఆత్మ గౌరవ ప్రదర్శన

- **మాదిగల కోసమే కాదు మానవ హక్కుల కోసం కూడ పోరాడుతాం**
- **ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్28,(నినాదం):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1 న దేశ ప్రజలు ప్రపంచ దళితులు హైదరాబాద్ వైపు చూసే విధంగా నవంబర్ 1న నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని ఎమ్ ఆర్ పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంళవారం నెరేడ్ మెట్ అంబేత్కర్ భవనం లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. ఇలాంటి రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ,జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు. జార?ండ్ లో హైకోర్టు న్యాయమూర్తి పై కేసు విషయంలో హైకోర్టు న్యాయవాది వాదోపవాదాలకు దిగిన సందర్భంలో దురుసుగా మాట్లాడాడని న్యాయవాది పైననే సుమోటోగా కేసును నమోదు చేసిన పోలీసులు దేశఅత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తి పైన బూటుతో దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడంపై ఏమి చెయ్యాలో సమాజమే చెప్పాలన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి దళితుడు అయినందువలనే ఇంత వివక్ష జరుగుతుందని అత్యున్నత న్యాయస్థానా న్యాయమూర్తి పైనే ఇలాంటి వివక్షత ఉంటే అట్టడుగు వర్గాల ఉన్న దళితులపైన ఎలాంటి పరిస్థితులు ఉంటాయో ఎంతటి




అవమానానికి గురి అవుతున్నామో సమాజంలోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించేవారు చెప్పాలని కోరారు. ఢిల్లీ పోలీసులు, జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయటం లేదని ప్రశ్నించారు. నవంబర్ 1న ప్రపంచంలోని,దేశంలోని దళితులంతా హైదరాబాద్ నగరం వైపు చూసేలా నిరసన ప్రదర్శన ఉంటుందని మాదిగలు దళితుల కోసమే కాకుండా మానవ హక్కుల కోసం పనిచేస్తారని, జరగనున్న నిరసనలో యువత,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమాజంలో దళితుల పట్ల దళిత సమాజం పట్ల జరుగుతున్న అవమానాలను నిలదీయాలని కృష్ణమాదిగా పిలుపునిచ్చారు. ఈ దేశంలో ఉండాలంటే రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని కరాకంటిగా చెప్పారు. ఈ సందర్భంగా విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నరేంద్ర మోడీ దాడిని వ్యతిరేకించారని, దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించారని, మా ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం ఎంతటి ఉద్యమమైన చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ,ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, బచ్చలకూర స్వామి, సలోమి, రాసమల్ల యాదగిరి, బత్తిని శివ, ముత్తిపాక శ్రీనివాస్ సిలివేరు శీను, బండారి సాయి, కోరిపాక అంజి,మందుల శ్రీధర్,బాల నరసింహ, పరశురాం, కృష్ణ, పిఏ సీను,నర్సింగ్ రావు, ఇస్తారి, అరుణ్ పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి సర్కిల్ 4 ఆఫీస్ లో ఎండి కే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ సమక్షంలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ లో డ్రైనేజి సమస్య దాదాపుగా పరిష్కరించామని, కొన్ని కాలనీల్లో, బస్తీల్లో అరకొరగా డ్రైనేజీ సమస్య ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పైపులు పగిలిపోయినా, ఇతర సమస్యలు తలెత్తినా వాటిని సకాలంలో మరమ్మత్తు చేయాలని అధికారులను కోరారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ త్రాగునీటి పైప్లైన్ లో కలవకుండా క్రమ పద్ధతిగా వేసినట్లయితే నీటి కాలుష్య సమస్యలు తగ్గుతాయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జిఎం కృష్ణ, జిఎం హరిశంకర్, జిఎం శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులకు ఓటమి ఖాయం

- **కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** పత్యార్థులకు ఓటమి ఖాయమని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, ఓయూ కాలనీలోని ప్రతి శక్తికేంద్రంలో నిర్వహించిన మహాప్రచార పాదయాత్ర కార్యక్రమం, తదనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశం కోసం, దేశ ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పోలింగ్ బూత్ లోకి వెళ్ళే ముందు ఒక్కసారి ఆలోచించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత పదేళ్ల బి.ఆర్.ఎస్ విఫలమైన పాలన గురించి ప్రజలకు క్షుణ్ణంగా తెలుసునని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 2 ఏళ్ల పాలనను సెటిల్మెంట్ ప్రభుత్వంగా పేరుగాంచిందని, ఎక్కడ చూసినా దందాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క ఓటరు మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జాతీయ బీజేవైఎం నాయకులు సాయి ప్రసాద్, శక్తి కేంద్ర ఇన్చార్జి వసంత యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, ఎల్లేష్, సుమలత, శివ సింగ్, రేవతి, లక్ష్మణ్ ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, గణేష్ ముదిరాజ్, సంజీవ్, అమర్నాథ్ యాదవ్, వరలక్ష్మి, రాము, శ్రీనివాస్, నాగులు, రాజేష్ పాల్గొన్నారు.

